RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 133 పేజీలు: 08సోమవారం27అక్టోబర్2025


# వాళ్లు టెర్రరిస్టులు, మానవ బాంబులే..

ప్రజా గొంతుక డెస్క్ బస్సు ప్రమాదంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్లపైకి వచ్చి అమాయక ప్రాణాలను బలిగొన్న వ్యక్తులను టెర్రరిస్టులు, మానవబాంబులు అనకుండా ఇంకేం అంటారు చెప్పండి' అంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఒకరి నిర్లక్ష్యం 20 మంది ప్రాణాలను బలి తీసుకుంది.మీ సరదా, జల్సాల కోసం ఇతరుల ప్రాణాలను బలి తీసుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారు' అని ఆయన ప్రశ్నించారు. 'సమాజంలో మన చుట్టూ ఇలాంటి, టెర్రరిస్టులు ఉండనే ఉన్నారు. జాగ్రత్తగా ఉండండి' అంటూ ఆయన చేసిన ట్వీట్ ప్రతీ ఒక్కరిని ఆలోచింపచేసింది.



# ప్రభుత్వం బాధితులకు పట్టాలు ఇవ్వాలి



ప్రజా గొంతుక డెస్క్ రెండో రోజు జనం బాటలో కవిత పర్యటించారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో పోడు భూముల బాధిత రైతు ప్రకాష్ కుటుంబాన్నికవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కుటుంబానికి పంట నష్ట పరిహారాన్ని కలెక్టర్ వెంటనే చెల్లించాలని, బాధితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. మంచిప్ప రిజర్వాయర్ ముంపు తగ్గిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల పోడు భూములకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. గిరిజన రైతులను ఫారెస్ట్ అధికారులు వేధించడం మానుకోవాలి అని కవిత విజ్ఞప్తి చేశారు



# ఎమ్మెల్యేలకు డీసీసీ ఛాన్స్

ప్రజా గొంతుక డెస్క్ కొంతమంది ఎమ్మెల్యేలకు డీసీసీ బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉందని మహేశ్ కుమార్ గౌడ్ కీలక విషయాలు వెల్లడించారు. మంత్రి ఉత్తకుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డి డీసీసీ అధ్యక్ష పదవి కోసం అప్లై చేశారని, కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు డీసీసీ బాధ్యతలు తీసుకోవడం మంచిదని అభిప్రాయపడ్డారు. అప్పటికే పార్టీలో ఉండి సేవలు చేస్తున్న కుటుంబాలకు ఈ విషయంలో ఎలాంటి అడ్డంకి ఉండదన్నారు. కానీ ఉన్నపళంగా తెరపైకి వచ్చి పోస్టులు అడిగితే ఇవ్వమని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపుల్లో మార్పులు




ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. ప్రస్తుతం బేస్మెంట్ వరకు రూ.లక్ష, రూఫ్ లెవల్ వరకు రూ.లక్ష, శ్లాబ్ వేశాక రూ.2 లక్షలు, చివర్లో రూ.లక్ష చొప్పున 4 విడతల్లో రూ.5 లక్షలిస్తున్నారు.ఇక నుంచి శ్లాబ్ వేశాక రూ.1.40 లక్షలే ఖాతాలో జమ అవుతాయని మంత్రి చెప్పారు. మిగతా రూ.60 వేలను ఉపాధి హామీ పథకం కింద ఇస్తామన్నారు.

# వక్ఫ్ బిల్లును చెత్తబుట్టలో పడేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ బిహార్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే వక్ఫ్ సవరణ చట్టాన్ని చెత్త బుట్టలో పడేస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ అన్నారు.



# గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే




ప్రజా గొంతుక డెస్క్ గోసంతతిని కాపాడుకోవడం మత విశ్వాసం కానేకాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్అన్నారు. గోవును కాపాడితే ప్రకృతిని కాపాడినట్లేనని, ప్రకృతిని కాపాడితే మన భవిష్యత్తును కాపాడినట్లేనని పేర్కొన్నారు.తల్లి తరువాత అంతటి గొప్ప స్థానం ఆవుకు ఇస్తాం. అందుకే గోమాత అని పిలుచుకుంటాం. మన పండించే పంటలకు, తిండికి, శక్తికి గోమాత ప్రధాన కేంద్ర బిందువు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడే జీవి ఏదైనా ఉందంటే అది గోమాత మాత్రమే

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా సదర్ పండుగ వేడుకలు

రాజకీయాలకు అతీతంగా "సదర్" వేడుకలు ! మాటిస్తే తప్పని నైజం "యాదవ" బిడ్డలది పెద్దపులి నాగారం గ్రామ నాయకులు" పెద్దపులి నాగారం గ్రామంలో యాదవ సదర్ సమ్మేళనం యాదవ కులస్తులపై నాయకుల ప్రశంసల జల్లు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో సదర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడుతూ...మాట ఇస్తే నీతి, నిజాయితీగా మడమతిప్పకుండా నిలబడే జాతి యాదవ కులస్తులని వారు అనాదిగా చేస్తున్న సాంప్రదాయక సదర్ సమ్మేళనం కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని శనివారం సాయంత్రం 7:30 గంటలకు సదర్ పండుగ వేడుకలు విజయవంతం చేయాలని రాజకీయాలు కచ్చితంగా ప్రతి యాదవుడు కదలి రావాలని గ్రామంలో ఉన్న నాయకులు పిలుపునిచ్చారు. రాజకీయాలు ఉంటాయి పోతాయి అని అవి శాశ్వతం కాదని ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధించవచ్చు అని అన్నారు. యాదవులు ఎంతో నిజాయితీ కలవారు అని మాట ఇస్తే తప్పని యాదవులంటే తనకు ఎంతో గౌరవం అని ఆయన అన్నారు. సదర్ కార్యక్రమాలు రాజకీయాల్లో కచ్చితంగా జరగాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనవసరంగా దుందడుగు చర్యలతో వివాదాల జోలికి వెళ్ళకూడదని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎలా ఆహ్వానించాలి వారితో కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేయాలి అన్న ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఎలాంటి ఒడిదుడుకులకు దుందుడుకు చర్యలకు పోరాదని కమిటీకి సూచించారు. కొందరు వివాదాలకు దారితీస్తారని అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తాను యాదవుల గురించి తెలుసుకున్న గొప్ప విషయం గురించి వివరిస్తు.. భగవంతుడు మాట ఇస్తే తప్పొచ్చేమో కానీ యాదవ సోదరులు మాట ఇస్తే తప్పరని పెద్దపులి నాగారం నాయకులు .యాదవ సోదరులు రాజకీయాలకు అతీతంగా ఎవరికి వత్తాసు పలకకుండా నీతి నిజాయితీగా నిలబడ్డారని గుర్తు చేశారు. గొల్ల కురువలు భగవంతునితో సమానమని మాట ఇస్తే తప్పని వారిని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్లు, వివిధ సంఘాల నాయకులు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు, పెద్ద సంఖ్యలో సదర్ పండుగ వేడుకలలో పాల్గొనడం జరిగింది








# త్వరలో రావిర్యాల చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

ఉన్నతాధికారులతో మాట్లాడిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగించాలని హెచ్ఎండిఏ ఉన్నతాధికారులను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.రావిర్యాల కాంగ్రెస్ నేతలంతా చెరువు సమస్యను కేఎల్ఆర్ దృష్టికి తెచ్చారు. చేపలు పట్టుకునే వీలు లేకుండా గుర్రపు డెక్కతో మత్స్యకారులు, ముదిరాజులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.స్థానిక మున్సిపల్ కమిషనర్ సహా ఉన్నతాధికారులతో మాట్లాడిన కిచ్చెన్న... వెంటనే క్లీనింగ్ చేపట్టాలని సూచించారు.చెరువును అభివృద్ధి చేస్తే పర్యాటకంగా... పట్టణ ప్రజలకు వాకింగ్ ట్రాక్ సహా ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కేఎల్ఆర్ అన్నారు.రావిర్యాల పెద్ద చెరువు కింద వేల ఎకరాల సాగు భూముల రైతులు, ముదిరాజులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గుర్రపు డెక్క తొలగించటం వల్ల చెరువుపై జీవనాధారంగా బతికే వారికి ఆర్థికంగా... చుట్టు పక్కన గ్రామాల ప్రజలకు దోమల బెడద, దుర్గంధం తగ్గుతుందని తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ ఆలోచనలను అనుసరించాలి ఆవుల సత్యం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం ఆవుల సత్యం మాజీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ కవి రచయిత గాయకులు,.చెన్నాడి రమణారావు గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. ఆవుల సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు,ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తామని ఆవుల సత్యం తెలిపారు.అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి ప్రముఖ కవి రచయిత,గాయకులు, శ్రీ,చెన్నాడి రమణారావు విచ్చేసి వారు మాట్లాడుతూ.... దేశానికి అంబేద్కర్ ఒక దిక్సూచి అని కొనియాడారు. తమ మత విశ్వాసల కొలది దేవాలయాలకు, ప్రార్ధన మందిరాలకు వెళ్తారు.అలానే అంబేద్కర్ స్మరణ ఈ కార్యక్రమం నిర్వహించుకోవడానికి అంబేద్కర్ పొందుపరిచిన భావప్రకటన హక్కు ద్వారా సాధ్యమైందన్నారు. మహనీయుడు ఏ ఒక్క కులానికో,మతానికో, ప్రాంతానికో పరిమితమైన వారు కాదని అంబేద్కర్ అందరివాడని అన్నారు. బహుజనులు అంబేద్కర్ ఒక కులానికి పరిమితమైనట్టు అలా భావాజాల నుంచి తీసేయాలని అంబేద్కర్ అందరు స్మరించాలని తెలిపారు.ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యం కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో చెవుల మద్ది సంతోష్ అంబేత్కర్ సంఘ%శీ% అధ్యక్షులు,కొండ్రా తిరుపతి అధ్యాపకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమండ్లు,కచ్చు కొమురయ్య,అడ్వాకెట్ చిర్ర దిలీప్, శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, ,నర్సయ్య, జైరిపోతుల నరేష్, ఎరవేణి కన్ను,భోజనపు శ్రీనివాస్, రాజలింగు, గంగయ్య,గంగాధర మధుసూదన్, జైరిపోతుల అనిల్, కొండ రామచంద్రం గౌడ్,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.





# నాగలక్ష్మినగర్ కాలనీ నూతన

## కమిటీనీ అభినందించిన.. నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా తోట నవీన్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా సింగారి కిషోర్ కుమార్ ,కోశాధికారిగా మహేష్ కుమార్ ఎన్నికయ్యారు,ఈ సందర్భంగాగ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నూతన కార్యవర్గాన్ని సత్కరించి శుబాకాంక్షలు తెలియజేసారు,ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ నాగలక్ష్మి నగర్ కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో నాగలక్ష్మి నగర్ కాలనీ వాసులు,ఎన్నికల సంఘం, పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేట్ మ్యాన్ ఆఫ్ ఇండియా బాబాసాహెబ్ నల్ల శ్యామ్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గొడిసెల్ అశోక్ రాజ్ పూల మాలతో నివాళు అర్పించి సేవలను స్మరించారు అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు ముఖ్యంగా ఎస్ సి ఎస్ టి వర్గాలు మూతికి కుండా, నడుముకు తాటాకు కట్టుకుని దుర్భర జీవితం గడిపిన నేపథ్యంలో అంబేద్కర్ ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అశోక్ రాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యానే గొప్ప ఆస్తి అని అన్నారు. అంబేద్కర్ మనకు ఇచ్చిన పెద్ద ఆయుధం సక్రమంగా వినియోగించుకోవాలి. చదువుకోకపోవడం మూలనే అంబేద్కరిజం తెలియట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు ద్వారా అంబేద్కర్ వాదం తెలుసుకుంటే చరిత్రలో మనల్ని అణచివేసిన విధానం, అవమానాలు తెలుస్తాయి. చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తకం లో తల వంచితే అది మన తల వంచనివ్వదని అన్నారు. విజ్ఞానవంతుడు ఎవరి దగ్గర మొఖరిల్లదని నొక్కి చెప్పారు. అంబేద్కర్ మంచి నీళు తాగడానికి వెళ్తే అంటరానితనం అవుద్దని తాగనివ్వని స్థితి నుంచి మినరల్ వాటర్ బాటిల్ కొనే స్థాయి రావడం అంబేద్కర్ పెట్టిన విద్య బిక్షే అన్నారు. గొప్పగా రాసిన రాజ్యాంగం అమలు సక్రమంగా లేదు. చదువు ద్వారా అమలు చేయవచ్చు అన్నారు. కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య ఎడిటర్ మట్టిపూలు పత్రిక,ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి,కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,నకుమల్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం, మద్దెల నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,కారంగుల వసంతరావు జిల్లా అధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,కంటె అంజయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,బొంకంటి రవి గొల్లపల్లి మండల మనం రిపోర్టర్,బొల్లం ప్రభాకర్, సంకె మహేష్, కంచి సురేష్, చెట్పల్లి రాజనర్సయ్య, దాసండ్ల కమలాకర్, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



# అచ్చంపేటలో ప్రధాని 'మన్ కీ బాత్' వీక్షణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన స్వగృహంలో వీక్షించారు. ఈ సందర్భంగా త్రిపుర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు.అచ్చంపేటలో జరుగుతున్న సామూహిక చెంచు ఆదివాసీల వివాహాలకు విచ్చేసిన సందర్భంగా బండారు దత్తాత్రేయ మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు కట్టా సుధాకర్ రెడ్డి, సోలంకి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ, మొక్తాల రేణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి నాగరాజు, బీజేపీ నాయకులు శంకర్ మాదిగ, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గండు శ్రీనివాస్ గౌడ్, రంగినేని రవీందర్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పోకలకర్ రామోజీ, పదర అధ్యక్షుడు నీల రవి, బయ్యు రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం27అక్టోబర్2025

### పత్తి పంట పండించిన రైతాంగానికి ప్రభుత్వం

# తీసుకొచ్చిన కాపాస్ కిసాన్ యాప్

### ను వెంటనే రద్దు చేయాలి సిపిఎం డిమాండ్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండల పరిధిలో సరంపేట ఎర్రగండ్లపల్లి గ్రామాలలో కాటన్ మిల్లులు ఉన్నాయి. సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. రైతాంగము ఆరుగాలము కష్టపడి పండించిన పంటలకు ఈ విధంగా ఈ ప్రభుత్వాలు ఇలాంటి కండిషన్స్ తీసుకురావడం చాలా దురదృష్టకరమని



ఆయన అన్నారు .ఈ యాప్ వల్ల చిన్న సన్న కారు కౌలురైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది, ప్రభుత్వాలు అధికార యంత్రాంగం ఈ సమస్యలను గమనించి ఈ యాప్ పద్ధతిని రద్దు చేయాలని అన్నారు. రైతాంగానికిఇబ్బంది పెట్టే.పరిస్థితి తెస్తున్నారు .దీనివలన పత్తి రైతాంగం కపాస్ కిసాన్ యాప్ వల్ల నష్టపోతారని ఆయన అన్నారు అందుకోసం ఈ ప్రభుత్వాలు గతంలాగే రైతులు పత్తిని స్వేచ్ఛగా మిల్లులకు తీసుకొని పోయే అమ్ముకునే.విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. గతం లాగే.అమ్ముకునే వెసులుబాటు చేయాలి లేనిపక్షంలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడతారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కాపాస్ కిసాన్ యాప్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు రైతులు పండించిన పత్తిపంటను ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకునే సౌకర్యం కల్పించాలని పత్తిదిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్నికొనసాగించాలని పత్తి.క్వింటాల్ ధర 10.0 75రూపాయల నిర్ణయించాలని పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికి ధరల వ్యత్యాస.పథకం అట్లాగే పత్తి పంటకు 475 రూపాయల బోనస్ రైతులకు.అదనంగా ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.



# కుల ఐక్యత సాధిద్దాం

మహమ్మదాబాద్ అక్టోబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది మదాసి కురువ జిల్లా అధ్యక్షులు గా బత్తుల మొగులయ్య గారిని ఉప అధ్యక్షులు గా బేడీ గోపాల్.కురువ సత్యన్న.ప్రధాన కార్యదర్శి కురువ వెంకట్రాములు సహాయ కార్యదర్శిలు. మదాసి కురువ శ్రీశైలం.వెంకటేష్. కోశాధికారి గా నందిగామ వెంకటేష్.ప్రచారా కార్యదర్శి గా మాదరి కురువ కృష్ణ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో విశ్రాంత ఆచార్యులు ఆంజనేయులు సార్ మాట్లాడుతూ మదాసి కురువ. మాదరి కురువ కులం నిద్రవ్యస్థలో ఉన్నది ప్రతి కురువ మదాసి కురువే అధికారులు కుల మార్పిడి చేస్తున్న పట్టించుకోవడం లేదు కాబట్టి ఇప్పుడు ఎన్నికైన కమిటి బాధ్యత తో పోరాటాలు చేస్తూ అందరికి కుల పత్రాలు సాధించే విదంగా కమిటి పని చెయ్యాలి త్వరగా అన్ని మండల కమిటీలు వేసి ఉద్యమం ఉదృతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో సలహా దారులు మాదరి కురువ దస్తయ్య. శ్రీశైలం. వెంకటేష్.శంకర్. బుచ్చయ్య. మల్లేష్. వెంకటయ్య పెద్ద కురువ ఖాదర్. నర్సింలు. తదితరులు పాల్గొన్నారు

## గులాబీ జెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ.దొడ్డి తాతారావు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ కేంద్ర పార్టీ ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు. ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది.ఈ



సందర్భంగా దొడ్డి తాతారావు.మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడడం కచ్చితంగా జరుగుతుందని,6 గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని,ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు పూర్తి అయినా ఇచ్చిన హామీలు నేరవేర్చలేదని, గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే ఉండి పారిశుద్యం కుంటు పడిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని రాబోయే బిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనంగానే.పార్టీ ఆదేశానుసారం గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు.సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.దొడ్డిసూరిబాబు.దినసరపు భాస్కర్ రెడ్డి.అంకాలశ్రీనివాసరావు.కాకిఅనిల్.పంజా రాజు.తడికల బుల్లబ్బాయి.గోరింట్లవెంకటేశ్వరరావు.గోసులనరసింహారావు.రాట్నాలశ్రీరామ్మూర్తి. ఎడ్ల రాందాస్.సాంబశివరావు.ఆర్.ఎం.పి రాజు నరసింహారావు.తదితరులు పాల్గొన్నారు.

# గరీబోడి భూమిపై రియల్ ముఠా డేగ కన్ను..

ముచ్చర్ల ప్రభుత్వ భూములు కబ్జా కోట్ల రూపాయల విలువగల భూములకు ఎసరు భూ కబ్జాలకు పాల్పడుతున్న రియల్ వ్యాపారులు చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

ప్రజాగొంతుక //హత్నూర//అక్టోబర్26// నిల్వ నీడలేని నిరుపేద కుటుంబానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ సాగు కోసం కొంత భూమిని కేటాయించింది.ఇప్పుడు ఆ భూమిపై కొంత మంది పెద్దల కన్ను పడింది.అట్టి భూమికోసం అమాయకులను ఆసరగా చేసుకొని కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేయడానికి పథకం వేశారు. ఆ రైతునుండి కోట్లు విలువ చేసే భూమిని కొనుగోలు చేశారు. అసైన్డ్ భూములే లక్ష్యంగా పెట్టుకొని కొందరు రియల్ వ్యాపారులు,ప్రజా ప్రతినిధులు ఈ దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నంబర్ లో నీ భూమిని అప్పటి ప్రభుత్వం అసైన్డ్ భూమి అను వంశీకంగా వచ్చిన ఉట్ల బాల మణి కి 98/74/2 నెంబర్ గా కేటాయించింది. అదే భూమిలో వ్యవసాయం చేసుకుంటూ బతకాలని కేటాయించారు. ఈ భూమి మల్లాపూర్ నుండి పటాన్చెరు కు వెళ్ళే ప్రధాన రహదారి కి అనుకొని ఉంది. ప్రస్తుతం అక్కడ ఎకరం భూమి రెండు నుండి మూడు కోట్ల వరకు మార్కెట్ ధర పలుకుతుంది. దీంతో కొన్ని రోజుల క్రితం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,స్తానిక ప్రజా ప్రతినిధులు చేతులు కలిపి కోట్ల విలువ చేసే అసైన్డ్ భూములను కైవసం చేసుకొన్నారు. కాగ 98 సర్వే నంబర్ లోని 20 గుంటల భూమి లో ఇప్పటికే కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజాప్రతినిధులు




కలసి బోరు వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగు తున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం విచారకరంగా ఉంది. 98 సర్వే నంబర్ లో ఉన్న మరికొందరికి పాసు పుస్తకాలు ఉన్నా భూమి లేదు.ప్రస్తుతం పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి కూడా స్థలాలు లేక కిరాయి ఇళ్ల లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.మరి కొందరు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా వారికి కట్టుకోవడానికి స్తలం లేక ఇల్లు నిర్మించుకోలేక పోతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,కబ్జా కారులకు మాత్రం కోట్ల రూపాయల విలువచేసే భూములు సునాయసంగా అందుతున్నాయి.మండల పరిధిలోని అనేక చోట్ల అసైన్డ్ భూముల మీద ప్రజా ప్రతినిధులు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందంటే భూమి వారి హస్త గతంకావాల్సిందే.పేదల కోసం ఇచ్చిన భూములు వారి అవసరాలకోసం వారి దీన స్థితిని చూసి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ భూమికి కంచ వేసి కోట్ల రూపాయల కు అమ్మి వేస్తున్న సంఘటనలు కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు అమ్మినా కొన్నా చట్టివేతిరేకమని తెలిసి నా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్తానిక ప్రజా ప్రతినిధులు మానడం లేదని మండలంలో చర్చనీయాంశంగా మారింది.అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్తానిక ప్రజా ప్రతినిధులను కలుపు కొని ఈ దందా జోరుగా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పూవురు కోరుతున్నారు

### అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి సిపిఎం

## జిల్లా కార్యదర్శిచంద్రశేఖర్‌డిమాండ్

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వద్ద తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట




నష్టపోతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు,” అని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.‘‘రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది,” అని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు వెంకట్ గౌడ్ మోతి రామ్ నాయక్ కొత్త నరసింహులు ముధం అరుణ్ కుమార్ దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు

# వాగులో పడి బాలుడుమృతి

వెంకటాపురం అక్టోబర్ (26) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వాజేడు మండలం లో వాగులో పడి బాలుడి మృతి చెందిన ఘటన వాజేడు లో జరిగింది. పేరూరుకు చెందిన బొల్లె జశ్వంత్ (13) స్థానిక ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు.



శనివారం మధ్యాహ్నం పేరూరు భోగిరాల మడుగువాగులో స్నానం కోసం ఇద్దరు మిత్రులతో కలిసి వెళ్లాడు. ప్రమాదవశాత్తు జశ్వంత్ గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై కృష్ణ ప్రసాద్ గజ ఈతగాళ్ల సహాయంతో ఆదివారం ఉదయం బాలుడి మృతదేహాన్ని బయటకు తీశారు.

# సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థఆధ్వర్యంలోరక్తదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు ఆదివారం పెవిలియన్ గ్రౌండ్లో రక్తహీనతతో బాదపడున్న తలసేమియా పిల్లలను కాపాడేందుకు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు తన భార్య మంద సుశీల పుట్టిన రోజు సందర్భంగా భర్త మంద వెంకటేశ్వర్లు రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ



తలసేమియా వ్యాధి తల్లిదండ్రుల ద్వారా వచ్చే జన్యు పరమైన లోపం దీని కారణంగా పిల్లలకు డిటెక్టివ్ అయితే ప్రతి పది పదిహేను రోజులకు ఒకసారి తలసేమియా వ్యాధి పిల్లలు రక్తం ఎక్కించుకోవాలస్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో రక్తం దొరకడం కష్టతరమైన పని అని ఇటువంటి పరిస్థితి ఎవ్వరి పిల్లలకైనా రాకుడదని అన్నారు. పిల్లలకు పుట్టుకతోనే తలసేమియా రాకుండా చేయాలని తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మేనరికం వివాహాలు వ్యతిరేకించాలని కోరారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం పరితపిస్తూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిని అభినందించారు. తలసేమియా పిల్లలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు.



## తుంగతుర్తి రవికి జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ఈరోజు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు జరగడం జరిగినది .ఈ కార్యక్రమానికి జాతీయ మాల మాహా నాడు అధ్యక్షుడు ఎమ్మెల్సీ అద్దంకి విచ్చేసి శాలువాతోసత్కరించి తుంగతుర్తి రవి జన్మదిన సందర్భంగా ఫోటో బహుకరించడం జరిగింది. అనంతరం అద్దంకి దయాకర్ మాట్లాడుతూ యువ నాయకుడు, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎవరికి కష్టమొచ్చిన నేనున్నానని వారి కష్టాలను తీర్చే గొప్ప నాయకుడుగా తుంగతుర్తి రవికి మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. రానున్న రోజుల్లో తుంగతుర్తి రవి ఉన్నత స్థానం అధిరోహించాలని ఎక్కువమంది సేవలను పేద ప్రజలకు అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పుల దయాకర్ తోపాటు కోర్ణ బాబు ,కురం శ్రీకాంత్, డాన్ చాగంటి రాజు తదితరులు తుంగతుర్తి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 26 అక్టోబర్ 2025.వరంగల్ జిల్లా , నర్సంపేట పట్టణంలో గల సిటిజన్ క్లబ్ లో 27 - 10 - 2025 సోమవారం రోజున ఉదయం 11,00 గంటలకు పోలీస్ వారోత్సవం లో భాగంగా నర్సంపేట డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం నిర్వహించుచున్నారు కావున నర్సంపేట డివిజన్ లో గల అన్ని గ్రామాల యువజన సంఘాల వారు, ప్రజా సంఘాల వారు, యువకులు ,మహిళా సంఘాల వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు .

ఇట్లు
సంగెం రమేష్
నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ
జిల్లా ప్రధాన కార్యదర్శి ( వరంగల్ ).

రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించే
స్థలం .
సిటిజన్ క్లబ్ మాదన్నపేట రోడ్డు నర్సంపేట.

# ఆధార్ లింక్ చేయని వారికి జీతాలు ఇవ్వొద్దు

కాదని చెల్లిస్తే కఠిన చర్యలుసర్క్యూలర్ జారీ చేసిన ఆర్థిక శాఖప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్లో ఆధార్ లింక్ చేయని కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు అక్టోబర్ జీతం చెల్లించొద్దని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సర్క్యూలర్ జారీ చేసింది. లింకింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు సదరు ఎంప్లాయీస్ కు జీతాలు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఆధార్ లింక్ చేసిన ఎంపాయీస్ కు యథావిధిగా జీతాలు చెల్లించాలని పేర్కొంది. కొన్ని శాఖలు తమ వద్ద ఉన్న హెడ్ ఆఫ్


GOVERNMENT OF TELANGANA
FINANCE (HRM.VII) DEPARTMENT

Cir. Memo No.3284604-A/1061/A2/HRM.VII/2025-4, dated: 25.10.2025

Sub: Establishment - Collection of details of regular employees and the personnel working on temporary basis in Government and Government Undertakings – non payment of salary whose data is not Adhar linked- Further Instructions – Reg.

Ref: 1. Circular Memo No.3284604-A/1061/A2/HRM.VII/2025, Finance (HRM.VII) Department, dated: 11.09.2025.
2. Circular Memo No.3284604-A/1061/A2/HRM.VII/2025-2, Finance (HRM.VII) Department, dated: 17.10.2025.

& & &

In the reference 2nd cited, Government instructed to update Aadhar and other details of all categories of employees in IFMIS portal, failing which their salary/remuneration for the month of October, 2025 will not be permitted.

2. All the Secretaries/ Heads of Departments should ensure compliance of the above orders by midnight of 25.10.2025. No salary shall be paid to any employee/ person, i.e., Regular/Contract/Outsourcing etc. without submission of Aadhar details in IFMIS.

3. The Director of Treasuries and Accounts, Director of Works Accounts, Pay and Accounts Officer, Hyderabad and all Government Departments/ Institutions/ PSUs/ Universities/ Corporations/ Societies Drawing and Disbursement Officers are directed to ensure that salaries of October month shall be paid only if their data is Adhar linked. Salaries of employees where Aadhar linking is yet to be done shall be put on hold for the month of October 2025. Any deviation of these instructions will be viewed seriously.

SANDEEP KUMAR SULTANIA,
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

అకౌంట్స్ నుంచి ఆధార్ లింక్ చే యని ఎంప్లాయీస్ కు జీతాలు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఇష్టానుసారంగా జీతాలు చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.



# నవంబర్ 1న జరిగే నిరసన కార్యక్రమాన్నివిజయవంతంచేయాలి

గండీడ్ అక్టోబర్ 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో సన్నాహక సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ హలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుంది.సి జే ఐ మీద దాడి అంటే దళితులందరి మీద దాడే..దళితుల ఆత్మగౌరవం,అస్థిత్వాన్ని కాపాడుకోవడం కంటే మనకు మించింది మరేమీ లేదు.నవంబర్ 1న జరుగు ఛలో హైదరాబాద్ అత్యంత సవాల్ గా తీసుకుందాం.దేశంలో ఉన్న దళితులే కాదు ప్రపంచవ్యాప్తంగా జీవిస్తున్న మన దళితులందరూ గర్వపడేలా ఆధిపత్యం మరియు మను అధర్మం విశ్వాసాల ముసుగులో మనల్ని అణగదొక్కాలని చూస్తున్న శక్తులకు గుండెలదిరేలా దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన జరుపుదాం. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మైలారపు శ్రీరాములు, కస్లాపూర్ మాజీ ఎంపిటిసి ముష్రీఫ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, డప్పు కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు చిట్లపల్లి మహేందర్, మండల ఎంఆర్పీఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి వివేకానంద్, మెడికల్ శ్రీను, వేపూరి శ్రీనివాస్, చంద్రన్న, చెన్నప్ప, ఆడివయ్య పసుల ఆంజనేయులు, పెద్దయ్య నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ కార్పొరేషన్ ఇండియా వారిచే పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక పాయం...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుతో న్యూస్ అక్టోబర్/26 నెల్లిపాక బంజర గ్రామం నందు సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఇండియా)వారిచే పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యేమాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువ ఉండి, చెత్తాచెదారం లేని నాణ్యతగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. పత్తిని విక్రయించిన 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. సిసిఐకేంద్రం ద్వారా పత్తి రైతులకు మద్దతు ధర లభిస్తుంది. రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలి. కొనుగోలు కేంద్రం గురించి ప్రజా ప్రతినిధులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆధార్ నెంబర్‌కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పోలీసు అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షిస్తారు అని తెలిపిన లిపినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలోమార్కెటింగ్ కమిటీ చైర్మన్ భద్రాచలం తెల్లం సీతమ్మ, ఏఎంసి బి సి ఎం డైరెక్టర్లు(డి ఐ ఎస్ టి) మార్కెటింగ్ మేనేజర్ నరేందర్ , సిసిఐ బయ్యర్ సంజీవరావు . ఏఎంసి సెక్రటరీ: శేఖర్ ఏడిఏ తాతారావుగారు, ఏవో.చటర్జీ , మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య గారు, గాదె కేశవరెడ్డి , ఊసా అనిల్ కుమార్ .కోమటిరెడ్డి వెంకటరెడ్డి .ఓరుగంటి రమేష్ బాబు .లంకమల్ల కొండలరావు .ఆవుల రవి, తూము వీరరాఘవులు, బూరెడ్డి వెంకటరెడ్డి, తెల్లం వీరభద్రం, యక్కటి సత్యనారాయణరెడ్డి, బచ్చు వెంకటరమణ, మాచిరెడ్డి వెంకటరెడ్డి, కొండాబత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాస రెడ్డి, పగడాల ప్రభాకర్ రెడ్డి (టీజేఏసీ), రావుపల్లి నరసింహారావు, సంజీవరెడ్డి, సామ కృష్ణారెడ్డి, పగడాల రామిరెడ్డి, చుంచు ఏకాంబరం, చెంచల రాము, పాటి ప్రదీప్ రెడ్డి, హర్ష నాయక్, వేముల విజయ్, పాయం రాజేష్, గొల్లపల్లి నరేష్, కోలా శశికాంత్, కుంజా జాను, షారుక్ పాషా, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నక్షబాట తీపించాలంటూ ప్రజల వినతి..ఆర్డీవో హామీ!

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని..బాచుపల్లి వయా పెరుగూడ కొత్తగూడ వరకు ఉన్న రోడ్ సమస్యపై గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు నక్షబాటను తిరిగి ప్రజలకు అందించాలంటూ ఎమ్మార్వో,ఆర్డీవోలకు గ్రామ ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:-నక్షబాట ఏఏ సర్వే నంబర్లలో ఉందో గుర్తించడానికి ఏడి సర్వేకు పంపిస్తాం.నక్షబాట ఉన్నట్లయితే తప్పనిసరిగా తిరిగి అందజేస్తాం అని హామీ ఇచ్చారు.అలాగే





ఎమ్మార్వో కూడా స్పందిస్తూ,ఆరైన్ మరియు ప్రభుత్వ సర్వే అధికారులను పంపించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్,కొంతం అంజి రెడ్డి, మద్దెల శ్రీశైలం, ఎగిరిశెట్టి నరేష్, ఎగిరిశెట్టి రాజు, శేఖర్ గుప్తా, కృష్ణ యాదవ్, మధ్యల రమేష్, మద్దెల రవి, మద్దెల అశోక్, పెద్దిగాని చెన్నయ్య, ఆనిగొని యాదగిరి గౌడ్, మధుసూదన్ రెడ్డి, ఎగిరిశెట్టి అనంత్, ఇటమోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై పోరాడుదాం.

– నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్.– ధరూర్ మండల కేంద్రంలో కోర్ కమిటీ సమావేశం.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున ప్రజా సమస్యలపై నిరం తరం పోరాడాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందుఅన్నారు. ఆదివారం ధరూరు మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో కోర్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాడి సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లని తెలిపారు. ఆయా గ్రామాల్లో నెలకొ న్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్ కమిటీ సభ్యులకు వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనే యులు,మునెప్ప, మల్దకల్, మండల కార్యదర్శి రాము, మండల నాయకులు జమ్మన్న,శాంతిరాజ్,జగదీష్,రామక్రిష్ణ,వీరేష్, స్వామి,గోవిందు, గుడిసె శివ న్న,మహానంది, వెంకటేష్,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుక కు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల మాటూరు గ్రామానికి చెందిన మోదుగు అశోక్ - వాణి దంపతుల కుమారుడు గగన్ విక్రాంత్ జన్మదిన వేడుకకు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ జనరల్ సెక్రెటరీ పుట్టా పుల్లారావు మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న




-స్టార్ క్యాంపెయినర్ అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ - బోరబండ డివిజన్ లో పట్నం లో పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనం. -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (ప్రజా గొంతుక):జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ నియోజక వర్గం లోని బోరబండ డివిజన్ జయశంకర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్నం లో పాలమూర్ నివాసులు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఏసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ,జూబ్లిహిల్స్ ఎలక్షన్ స్టార్ క్యాంపెయినర్ డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, మంత్రి సీతక్క గారు, ఎమ్మెల్యే యశస్వనీ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, గద్వాల మాజీ జెడ్పీ చైర్మన్ సరిత, సతీష్ మాదిగ గారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జై కాంగ్రెస్ అని నినాదాలతో పాల్గొన్నారు.



# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లో ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/26 ( అశ్వాపురం మండల కేంద్రంలో.తుళ్లూరి ఫంక్షన్ హాల్ నందు అమ్మగారిపల్లి కి చెందిన నేలపట్ల సురేందర్ రెడ్డిబిసైదమ్మ దంపతుల కుమార్తె శ్రీలేఖ డబ్ల్యూ ఈ డి ఎస్.అఖిల్ కుమార్ రెడ్డి రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, యక్కటి సత్యనారాయణరెడ్డి, తెల్లం వీరభద్రం, రావులపల్లి నరసింహారావు, వేముల విజయ్, కోలా శశికాంత్, కుంజా జాను తదితరులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం27అక్టోబర్2025

# డిసెంబర్ 26న. ఐదు లక్షల మందితో.ఖమ్మం లో జరిగే

## బహిరంగ సభను జయప్రదం చేయండి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/26



సిపిఐ శతవసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేద్దాం. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు అశ్వాపురం మండలం,ఈ రోజు సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండలం సహాయ కార్యదర్శి మేలపుర సురేందర్ రెడ్డి అధ్యక్షతన అశ్వాపురం మండల కార్యవర్గకౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరగనున్న పార్టీ వందేళ్ళ ఉత్సవాలకు సభ్యులు ప్రజలు వేల సంఖ్యలో ప్రతి మండలం పట్టణం గ్రామం నుంచి తరలి వెళ్లేందుకు జన సమీకరణ వాహనాల సమీకరణ పైన నాయకత్వం దృష్టిసారించాలని. 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు మన భారతదేశ నలుమూలల నుండే కాకుండా. 40 దేశాల నుండి కూడా ప్రతినిధులు హాజరవుతున్నారని. ఆయన తెలిపారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల చరిత్ర లో నిలిచి ఉత్తేజంగా నిలుస్తుందని అన్నారు. ఈ బహిరంగ సభకు అశ్వాపురం మండలం నుంచి వేలాదిగా ఖమ్మం తరలించాలని. భారత కమ్యూనిస్టు పార్టీకి భారతదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అధికారం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం హక్కులు సంక్షేమం సాధనైజేయంగా పనిచేసిన ఏకైక పార్టీ ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు,సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగి అనేక పోరాట విజయాలను అందించిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను ఇంటింటికి తెలియజేయాలని నేటి తరానికి ఉద్యమ చరిత్రను అందించడంతోపాటు కార్మోన్ముకలను చేయడమే ఈ శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు అఖిల భారత స్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖమ్మం లో డిసెంబర్ 26న జరగటం మన అదృష్టం అన్నారు ఇప్పటినుంచే గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని ఈ సభకు వచ్చే విధంగా ఉత్తేజపరచాలన్నారు పార్టీ వందేళ్ళ పండుగను ప్రతి ఇంటి పండుగగా భావించి గ్రామాల్లో వాల్ రైటింగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,సిపిఐ మండలం సహాయ కార్యదర్శులు, మేలాపుర సురేందర్ రెడ్డి,అనంతనేని శేఖర్ కొండపర్తి ప్రసాద్, జక్కుల రామచంద్రరావు, కమటం సురేష్, అక్కినపల్లి నాగేంద్రబాబు, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, దండి నాగేష్, మహిళా సమైక్య నాయకులు, కొల్లు ఆశ, తెల్లం వెంకటరమణ, తురక అచ్చమ్మ, తోట వెంకట నరసయ్య, ఇరుగు శ్రీకాంత్, కొత్తపల్లి సత్యనారాయణ, వాంకుడోత్ బాలాజీ, బండ్ల తిరుపతిరావు, సబ్కా అజయ్, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల సాధనకై జరిగే జిల్లా సదస్సును

## జయప్రదం చేయండిఅఖిల పక్షం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26( ప్రజా గొంతుక):



బీసీ రిజర్వేషన్ల సాధనకై నవంబర్ 9 న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని అఖిల పక్ష నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని టీజేఎస్ కార్యాల యంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. సమావేశంలో నవంబర్ 9న జిల్లా కేంద్రం లోని వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో జిల్లా సదస్సును నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ లను వెంటనే అమలు చేయాలని,రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని, బీసీలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య పూరిత విధానాలకు వ్యతిరేకంగ నవంబర్ 9 న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే బీసీల జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరారు.దేశ వ్యాప్తంగా 56 శాతంగా ఉన్న బీసీలకు శాస్త్రీయ కోణంలో కుల ఘనణ నిర్వహించి, జనాభా ప్రాతి పదిక నిధులు కేటాయించి వారిని అభి వృద్ధి చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందన్నారు.బీసీ రిజర్వేషన్ లపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపించినప్పటికీ,ఆమోదించకుండ అడ్డుకట్ట వేసిందని విమర్శించారు.బీజేపీ అనుసరిస్తున్న బీసీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సబ్బండ జాతులు ఏకం కావాలని కోరారు.బీసీల వ్యతిరేక పార్టీ, బీసీల ద్రోహి బీజేపీ చేస్తున్న దొంగ నాటకాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు.రిజర్వేషన్ లను మొదటి నుండి వ్యతిరేకిస్తున్న బీజేపీ మనువాద విధానా ల అమలు లో భాగంగా, బీసీలను రిజర్వే షన్ లకు దూరం చేసే విధానాలను, చేస్తు న్న మోసాలను ప్రజలు అర్థం చేసుకోవా లని పిలుపునిచ్చారు.బీసీలకు రిజర్వేషన్ లు దూరం చేయడం లో మొదటి ద్రోహి బీజేపీయే అన్నారు. అగ్ర కులాలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం ఆఘామేఘాల మీద చట్టాలను సవరించిన కేంద్ర ప్రభుత్వం,బీసీ రిజర్వేషన్ లపై ఎందుకు మోసపురితంగా వ్యవహారిస్తున్నదని ప్రశించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అఖిల పక్ష పార్టీలను ఢిల్లీకి పోరుబాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు.అందులో భాగంగా నవంబర్ లో నిర్వహించే జిల్లా సదస్సు కు హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రా ములు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుబాబు,సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి,ఆవాజ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అతికూర్ రెహమాన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రభాకర్,నాగన్న పౌర హక్కు ల సంఘం సుభాన్ బి ఆర్ ఎస్ వి జిల్లా కన్వీనర్ కుర్వ పల్లయ్య,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసిం హ,ఆవా జ్ జిల్లా అధ్యక్షులు రెహమ తుల్ల,బహు జన రాజ్య సమితి వినో ద్,తెలంగాణ రైతంగ సమితి గోపాల్ యాదవ్, బి ఆర్ ఎస్ వి చిన్న,యూనిస్ టవర్ మబ్బు ల్,న్యాయవాది దామోదర్,సామజిక ఉద్యమకారులు,సాదుతుల్ల,కృష్ణ, రాకే ష్,లివింగ్ స్టన్, సీపీఎం నాయకులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్,

-జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (ప్రజా గొంతుక):





# నైపుణ్యతను పెంపొందించేందుకే శిక్షణ కార్యక్రమం

అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 26)సూర్యాపేట: నైపుణ్యతను పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కాసరబాద అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ డి, మదనాచారి అన్నారు. నైపుణ్యత పెంపొందించడంలో భాగంగా దివ్యాంగులకు విద్యా బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం ఈనెల 24, 25, 26న నిర్వహించినట్లు ఆదివారం తెలిపారు.జిల్లా కేంద్రంలోని కాసర్ బాద్ రోడ్ లోని అపూర్వ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఏడు సంవత్సరాలోపు సిఆర్ఈ 100 పాయింట్లు సాధించుట కోసము వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఇఆర్పిలు, ప్రత్యేక శిక్షకులు, స్పెషల్ ఎడ్యుకేటర్లకు శిక్షణ నిర్వహించినట్లు, తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన వారు పాల్గొన్నారు. రోజుకి 6 పాయింట్లు చొప్పున మూడు రోజులకు గాను18 పాయింట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విద్యుత్ శాఖ వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాస రావుప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ ఈనెల 28వ తేదీన గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాలలో ఒకే రోజు రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు విద్యుత్ శాఖ వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. 28న ఉదయం11 గంటలకు ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామం లో రూ. 3 కోట్ల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.అనంతరం మధిర పట్టణంలో రూ. 28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు మరియు మడుపల్లి లో మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వైరా రోడ్డు నందు జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద శంకుస్థాపన చేయనన్నట్లు బండి శ్రీనివాసరావు తెలిపారు.అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటలకు బోనకల్లు మండలం లోని బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం చిరునోముల గ్రామాలలో సుమారు 9 కోట్ల రూపాయలకు వ్యయంతో నిర్మాణం చేపట్టే మూడు సబ్ స్టేషన్లకు చిరునోముల వద్ద శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎన్పీడీసీఎల్ సిఎండి శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సమస్యలకు నిలయాలుగా

## దుమ్ముగూడెం మండలంలోని గ్రామాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ఆరోపించారు. ఆదివారం పెద్ద నల్లబెల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయన పెద్ద నల్లబెల్లి గ్రామంలో పర్యటించి గ్రామంలోని పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల గ్రామాలలోని అంతర్గత రోడ్లు బురదమయం అయి, నీళ్లు నిలువ ఉండి దోమలు పెరుగుతున్న ఇంతవరకు బ్లీచింగ్ చల్లిన పరిస్థితి లేదని అన్నారు. అదేవిధంగా గ్రామంలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మంచినీళ్లు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పైపు నుంచి నీళ్ళు లీక్ అవుతూ పోతున్నాయి తప్పించి ప్రజల దాహానికి గుక్కెడు మంచినీరు దొరకట్లేదు అని అన్నారు. నీరు లీకేజ్ వల్ల ట్యాంక్ చుట్టూ మురుగు ప్రాంతంగా తయారయ్యి ట్యాంకు పక్కన నివాసం ఉండే ప్రజలు అనారోగ్య సమస్యలకు కారణమయ్యే పరిస్థితి ఉందని, ట్యాంకును శుభ్రం చేపించి మిషన్ భగీరథ నీరు అందరికీ అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. మోటర్లు పాడైన ఎవరు పట్టించుకోవటం లేదని విమర్శించారు. అలాగే పంచాయతీలో ఎక్కడా కూడా ఒక వీధిలైటు వెలిగే పరిస్థితి లేదని అన్నారు. ప్రజలు వెళ్లి అధికారులను అడిగితే నిధులు లేవంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ రెడ్డి, కొన్నే రాములు, పర్సిక నరసింహారావు, రామ్మూర్తి, విజయలక్ష్మి, సుజాత, మట్ట లక్ష్మి, మట్ట సత్యవతి, కనితి నాగమణి, మడకం చిలక రాజు, కనితి ఆదినారాయణ, మడకం పుష్ప,మడకం వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన జర్నలిస్టులు



–జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో హమీద్ కూతురు వివాహానికి జర్నలి స్టులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ముకుందరావు, జాన్,వెంకటేష్,వీరన్న చారి,నర్సింహులు, శివ బలరాం,తదితరులు ఉన్నారు.



# నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ పుత్రిక శిరీష గోపి యధాకర్ గౌడ్ నిశ్చితార్థం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య నల్ల పర్వతాలు యాదవ్ సుంకరి జంగయ్య గౌడ్కొలను వేణుగోపాల్ రెడ్డి యాట వెంకటేష్ ముత్యాల పాపిరెడ్డి నూనె వెంకటేశం సింగిరెడ్డి సురేందర్ రెడ్డి చెరుకు అశోక్ గౌడ్ గోగినేని కృష్ణ తేజ సాయి రెడ్డి రామ్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# చిన్నారిని ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్..

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 26 అక్టోబర్ 2025. చెన్నారావుపేట గ్రామ గొల్ల కురుమ కుల పెద్దమనిషి కుండే కట్టయ్య పెద్ద కుమారుడు



ప్రభాకర్ లావణ్య గార్ల కుమార్తె తన్మె సారీ ఫంక్షన్ కు హాజరైన నెక్కొండ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నే బోయిన రమేష్ యాదవ్ చిన్నారి తన్మయి ని ఆశీర్వదించారు ..ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి కుండే కట్టయ్య, రవి, పోశాలు ,సమ్మయ్య , రవితేజ ,రాజ్ కుమార్ , సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి ఆలయంవద్దమహాఅన్నదానం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం, కార్తీక మాస మొదటి ఆదివారం సందర్భంగా పాత చర్లలో సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ ఆలయం వద్ద మహా అన్న దాన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయి స్వామి వారీ అన్నప్రసాదం స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం సామూహిక భక్తుల సహకారంతో జరిగింది. మొదటి కార్తీకఆదివారం కావడంతో ఆలయంను దీపాలు,బంతి పువ్వులతోఅలంకరించారు. దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మచ్చ వీర్రాజు. అయంగిరినాగేశ్వరావు. నాంపల్లి సాగర్. కోటి రమేష్. చింతూరి వినోద్. గడ్డం మోనాచారి. ఏడారి శ్రీను. తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# గీత కార్మికులకు ప్రత్యేక సబ్సిడీ ఇవ్వాలని గౌడ సంఘం డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం : మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/26



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గౌడుల అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా 15 శాతం బార్ షాపులను రిజర్వు చేసినప్పటికీ, సామాన్య గీత కార్మికులు ఆ టెండర్లలో పాల్గొనలేకపోతున్నారని గౌడ సంఘం అధ్యక్షుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ నూతన గౌడ సంఘం అధ్యక్షులు అం డెం గంగరాజు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక బార్ షాప్ టెండర్కు సుమారు మూడు లక్షల రూపాయలు అవసరమవుతుండటంతో గీత కార్మికులు ఆ మొత్తాన్ని భరించలేకపోతున్నారని ఆయన తెలిపారు. ఈ పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, గీత కార్మికులకు ప్రత్యేక సబ్సిడీ రూపంలో లక్షన్నర రూపాయలకే బార్ షాప్ కేటాయించాలనే అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. గౌడ సోదరులు, గీత కార్మికులు ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించినా, భారీ పెట్టుబడులు ఉన్నవారు టెండర్లు వేసుకుని షాపులు సొంతం చేసుకుంటున్నారని అం డెం గంగరాజు అన్నారు. కాబట్టి ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసి, నిజమైన గీత కార్మికులకే షాపులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కోకా-కోలా, థమ్స్ అప్, బీరు వంటి బ్రాండెడ్ పానీయాల ప్రభావంతో సామాన్య కల్లు కార్మికులు ఆదాయం కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం 15 శాతం రిజర్వేషన్ను 25 శాతానికి పెంచి గీత కార్మికులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో గౌడలకు కేటాయించిన బార్ షాపులపై ఇతరులు అక్రమంగా అధికారం చెలాయించకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు



# శ్రద్ధాంజలి ఘటించిన. మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

భద్రాద్రి కొత్త,గూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/26 ఆనందాపురం గ్రామపంచాయతీకి చెందిన మామిడి శెట్టి ప్రసాద్ తండ్రి మామిడి బాలయ్య గారు అనారోగ్యంతో మరణించారని విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల ను పరామర్శించిన..అశ్వాపురం మండల బిఆర్ఎస్పార్టీ నాయకులుఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి %డ% మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు సుదిరెడ్డి గోపిరెడ్డి,ముత్యాల నరసింహారావు తదితర నాయకులు పాల్గొన్నారు ..

# ఇంద్ర పార్క్ వద్ద విద్యార్థులమహాధర్న

ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణన్న చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్)



సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు విడుదల చేయాలని సొంత భవనాలు నిర్మించాలని సంక్షేమ హాస్టల్ల అద్దె భవనాల రెంటు ఇవ్వాలని విద్యార్థులకు పాకెట్ మని కింద నెలకు 1000 రూపాయలు ఇవ్వాలని ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ఇంద్ర పార్క్ వద్ద మహాధర్న ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# హస్త కళలను పరిశీలించిన దేశీయులు

కొయ్యలగూడెం లో ప్రకృతి రంగుల అద్దకాన్ని పరిశీలిస్తున్న నార్వే దేశీయుడు లాస్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి భీంతే చౌటుప్పల్: (,ప్రజా గొంతుక న్యూస్) ప్రకృతి రంగుల చేనేత వస్త్రాలు, ప్రాచీన హస్తకళలు, వెదురుతో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని నార్వేకి చెందిన లార్స్ నీల్సన్,ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింటే ప్రశంసించారు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో జాతీయ పురస్కార గ్రహీత దుద్యాల శంకర్ ఇంటిని సందర్శించారు. ప్రకృతి నుంచి సేకరించిన మూలికలతో వస్త్రాలకు రంగులు ఆద్దే ప్రక్రియను, మగ్గంపై వస్త్రాలను నేసే విధానాన్ని వారు పరిశీలించారు. దండు మల్కాపురంలోని టెక్స్టైల్ పార్కులో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి నెలకొల్పిన హస్తకళల వర్క్ షాప్ మినీ క్రాఫ్స్ ను సందర్శించారు. ప్రాచీన చేనేత హస్తకళలైన బాతిక్ బ్లాకు స్క్రీన్ టై అండ్ డై పద్ధతుల్లో నేటి తరానికి అనుగుణంగా తయారు చేస్తున్న కాటన్ వస్త్రాలను పరిశీలించారు. మరుగున పడిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్న కృష్ణమూర్తిని వారు అభినందించారు. వెదురుతో ఇళ్లను నిర్మించడంతోపాటు వివిధ రకాలుగా కళాకారుడు శ్రవణ్ తయారుచేసిన వినిమయ వస్తువులను వారు పరిశీలించారు. ప్రకృతికి నష్టం కలిగించకుండా చెట్లను నరకకుండా వెదురుతో నిత్యవసర వస్తువులు కళాఖండాలు సృష్టిస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న శ్రవణ్ ను వారు అభినందించారు.

# ప్రజల విశ్వాసం కాంగ్రెస్ ప్రభుత్వంపైనే...



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లంక అబ్బులు ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : ప్రజల విశ్వాసం కాంగ్రెస్ ప్రభుత్వం పైనే ఉందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రతిపక్షాలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండల అధ్యక్షులు లంకా అబ్బులు విమర్శించారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు అయిన బీఆర్ఎస్, సిపిఐ(ఎంఎల్), ప్రజాపంద పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రామచంద్రునిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడతగా 11 మందికి, రెండో విడతగా మరో 11 మందికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసిందని, మొత్తం 60 ఇళ్లు మంజూరు అయినప్పటికీ ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు ఈ తప్పుడు ప్రచారాలను నమ్మరని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం అని వారు స్పష్టంగా గ్రహించారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాగా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. మహిళలకు రూ. 500 గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్, సన్నబియ్యం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సబ్సిడీతో పనిముట్లు, పంటకు క్వింటాల్కు రూ. 500 బోనస్ వంటి పథకాలు ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నాయని వివరించారు. దుమ్ముగూడెం మండలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 10 కోట్లతో సీసీ రోడ్లను అభివృద్ధి చేసిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ దశాబ్దం పాలనలో వారు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు బాగా తెలుసన్నారు. ఇప్పుడు పార్టీ ఉనికిని చాటుకునేందుకు బట్టలు కాల్చే డ్రామాలు చేస్తున్నాని, వారి మాటలు వింటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్టుగా అనిపిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తెల్లం సీతమ్మ, మాజీ జడ్పీటీసీ అన్నెం సత్యనారాయణ (సత్యాలు), మాజీ సర్పంచ్ మట్టా శివాజీ, జీరి సత్యనారాయణ, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, గెద్దం బాలాజీ, మోతుకూరి శ్రీకాంత్, యూత్ నాయకులు కోడి చంటి, కోర్స సీతారాములు, పాయం వెంకటేష్, పొడియం సుబ్బారావు, చంటి ఖాదర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం27అక్టోబర్2025

# షుగర్‌వ్యాధినిర్ధారణశిబిరం




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాచలంలోని కెసిఆర్ కాలనీ డబల్ బెడ్ రూమ్ సముదాయం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఆదివారం ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 70 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించగా, ఐదుగురికి షుగర్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించి, వారికి షుగర్ వ్యాధి నియంత్రణకు సంబంధించిన తగు సూచనలు సలహాలు వైద్యులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం కార్యదర్శి సిద్ధారెడ్డి లయన్స్ సభ్యులు సోమరౌతు శ్రీనివాస్, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, జిందా, నరసింహ చారి పాల్గొనగాప్రగతి డయాగ్నస్టిక్స్ సిబ్బంది మరియు స్థానికంగా ఆవుల సుబ్బారావు సహకారం అందజేశారు.

# కపిలవాయి సామాజిక చైతన్య రథయాత్ర



,ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 26 /కొత్తగూడెం ఎన్నికల హామీల అమలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ, రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డి) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన 'సామాజిక చైతన్య రథయాత్ర' మంగళవారం కొత్తగూడెంకు చేరుకోనుంది.ఈ సందర్భంగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీశ్ మాట్లాడుతూ, రథయాత్ర ఉద్దేశాలను వివరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, తెలంగాణ రాష్ట్రంలో తీవ్రమవుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల భర్తీ, అలాగే నిరుద్యోగ భృతి బకాయిల తక్షణ చెల్లింపు వంటి ప్రధాన డిమాండ్లతో కపిలవాయి దిలీప్ కుమార్ ఈ యాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు.యువత రాజకీయాల్లోకి వచ్చి తెలంగాణను ఏలుకోవాలనే లక్ష్యంతో తమ పార్టీ అధ్యక్షులు ఈ చైతన్య యాత్రను చేపట్టారని కట్ట సతీశ్ స్పష్టం చేశారు.కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని పిలుపు:రేపు, మంగళవారం (28వ తేదీ) ఉదయం 11 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ (సమావేశాన్ని) రాష్ట్రీయ లోక్ దళ్ కార్యకర్తలు, జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కట్ట సతీశ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి పాడి గేదె మృతి.



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 26) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం రాజుపల్లి గ్రామంలో మాదారపు సంపత్ రావు యొక్క గేదె మేతమేస్తుండగా విద్యుత్ ఎత్తు వైరు తగలడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది దీని విలువ సుమారు 80,000/- వరకు ఉంటుందని శనివారం అమ్మడానికి పెట్టానని ఇంతలో ఇలా జరగడంతో రైతు బోరున విలపిస్తూ నష్టపరిహారం అందించాలని అధికారులను బాధితుడు వేడుకుంటున్నాడు. ఇప్పటివరకు గ్రామంలో ఐదు పాడి గేదేలు కరెంట్ షాక్ వలన మృతి చెందడం జరిగిందని అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని గ్రామస్తులు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# అంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి,ప్రతినిది, అక్టోబర్ 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్లలో పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పునర్నిర్మాణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ జడ్జి అశోక్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గిరి, దయాకర్ యాదవ్, శంకర్, చిన్న, నరసింహ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు విజయ వంతం చేయండి.

సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మం లో డిసెంబర్ 26 న కని విని వేరుగని రీతిలో జరగనున్నాయని, 5 లక్షల మంది జనాభాతో 40 దేశాల ప్రతినిధులు తో జరుగు సిపిఐ బహిరంగ సభ ను జయ ప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ నాయకత్వం లో ఆదివారం ఉదయం దుమ్మగూడెం మండలం రామకృష్ణాపురం గ్రామంలో ప్రచార కరపత్రం విడుదల చేశారు.ఇల్లు ఇల్లు కరపత్రం పంచుతూ ఫండ్ క్యాంపియన్ నిర్వహించినారు.ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ....100 సంవత్సరాలు ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించినటువంటి పార్టీ సీపీఐ అని,తెలంగాణ సాయుధ పోరాటం,నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ దన్నారు.దున్నేవానికే భూమి నినాదం తో దొరల గడిలను బద్దలు కొట్టి ,పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు.అధికారం ఉన్న, లేకున్నా,పేద ప్రజల పక్షాన నిలబడి , వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నది. కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిసెంబర్ 26వ ఖమ్మం నగరం లో జరుగు బారి బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, నోముల రామిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కురుసం ప్రసాద్ కాటిపోయిన వెంకటేశ్వర్లు రాచకొండ సురేష్ రామకృష్ణాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి పథంలో

– ధర్మసాగర్ మండలానికి ఐదు రోడ్ల మంజూరు కడియం శ్రీహరి కృషికి ఫలితంప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ భారీగా నిధులు కేటాయించడం అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్న వివరాల ప్రకారం, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం మొదటి విడత రోడ్ల నిధుల కేటాయింపులో చోటు



దక్కించుకోవడం గర్వకారణమని, దీనికి ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కృషి ప్రధానమని అన్నారు. ఆయన రేవంత్ రెడ్డి సర్కార్‌తో సాన్నిహిత్యంతో మొత్తం రూ.333.71 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి రోడ్లకు మంజూరు చేయించారని తెలిపారు.ఇప్పటికే సంబంధిత జీవో నంబర్లు జారీ అవగా, ఆర్డర్ కాపీలు అధికారికంగా అందాయని వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రతిపక్ష పార్టీలు వక్రీకరించడం దురదృష్టకరమని మండిపడ్డారు.మంజూరైన రోడ్ల వివరాలు:పంచాయతీరాజ్ శాఖ ద్వారా (రూ.141.11 కోట్లు):1. ఉనికి చెర్ల క్రాస్ %-% రాపాకపల్లి (2.05 కి.మీ)2. క్యాతంపల్లి %-% పెద్దపెండ్యాల (4.6 కి.మీ)3. తాటికాయల %-% రాంపూర్ వయా పెద్దపెండ్యాల (8 కి.మీ)ఆర్అండ్‌బీ శాఖ ద్వారా (రూ.171.82 కోట్లు):1. నారాయణగిరి %-% కొత్తకొండ వయా బండతండా, ఎర్రబెల్లి (7.2 కి.మీ, రూ.6.32 కోట్లు)2. మడికొండ %-% నారాయణగిరి వయా ఎల్కుర్తి, ముప్పారం (9.5 కి.మీ, రూ.17.93 కోట్లు)ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుండి ఈ విడతలో ధర్మసాగర్ మండలానికి నిధులు రాలేదని తెలిపారు.కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు రూ.1300 కోట్లు 88 లక్షల 71 వేల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకురావడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు.స్టేషన్‌ఘనపూర్ అభివృద్ధి కోసం కడియం శ్రీహరి ముందంజలో ఉన్నారని కాంగ్రెస్ మండల నాయకులు అభిప్రాయపడ్డారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, తోట నాగరాజు, కొలిపాక రమేష్, జాలిగపు దుర్గయ్య, బొడ్డు ప్రదీప్ కుమార్, మాచర్ల రవి, చిలుక విన్ను, బొడ్డు ప్రేమ్ రాజు, కొలిపాక మల్లికార్జున్, ఎండి పాషా, బొడ్డు లెనిన్, వెంకట్ రెడ్డి, మండల సీనియర్ నాయకురాలు అనురాధ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# వాసవి క్లబ్ గేలక్సీ సేవలకు గుర్తింపు

ప్రత్యక్ష ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గాదెవారి సౌమ్య రాజేశ్వరం రెకాన్ 2025 హైదరాబాదులో జరిగిన ప్రోగ్రాంలో బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు జనగామ వాసవి క్లబ్ గేలక్సీ అధ్యక్షులు తాడూరు సంతోష్ రాజు కి దక్కడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గాదే రాజేష్,జోన్ చైర్మన్ బుస్సా సిద్దేశ్వర్‌డిస్టిక్ కోఆర్డినేటర్ గంధ వేణు,మహంకాళి ఉమామహేశ్వర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసెక్రెటరీ రామిని ఈశ్వర్,ట్రెజరర్ ఉప్పుగల్ల సోమేష్,డిస్టిక్ కోఆర్డినేటర్ గందే వేణు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ సీజ్ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అధికారులు!

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి లోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు




ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లి లోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. "సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు చెప్పాలి ం ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు.




# ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్‌నగర్‌లో చందన హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవంపేదలకు అందుబాటులో ఉండే వైద్యసేవలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచనషాద్‌నగర్, అక్టోబర్ 26 (ప్రజా గొంతుక):షాద్‌నగర్ పట్టణంలోని చందన ఉమెన్స్ %do% చిల్డ్రన్స్ హాస్పిటల్ నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్యసేవలు అందించాలి. ప్రజలకు సహాయం చేసే అత్యంత గౌరవప్రదమైన వృత్తి వైద్యవృత్తి. వైద్యులు ఎల్లప్పుడూ ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించాలని" అన్నారు.హాస్పిటల్ యాజమాన్యం మరింత అభివృద్ధి సాధించాలని, వైద్యసేవల విస్తరణ ద్వారా పేదలకు ఉపశమనంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, నందకిశోర్, ఈశ్వర్ రాజు, బీఎస్ సుధీర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ యాజమాన్యం చందన శ్రీనివాస్, శ్రీరామ్ గౌడ్, యువ నాయకులు దినేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూ వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని శామీర్ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ గొండ కృష్ణ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహరెడ్డి,సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,నాయకులు బడికే కృష్ణ స్వామి,కంసాని భాస్కర్ రెడ్డి,బత్తుల లక్ష్మీనారాయణ,సాదం జంపన్న,రాంరెడ్డి,తాండ్ర ప్రవీణ్,శ్రీనివాస్ రెడ్డి,బనుక ప్రభాకర్ ,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,రఘు గౌడ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి,విజయ్,సిద్ధులు, బిక్షపతి,వెంకటేష్,రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిస్కరించాలి

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సీతారామయ్యరిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్షులుగా దండ శ్యాంసుందర్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 26) సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలని సమస్యల పరిష్కారం కోసం రిటైర్డ్ ఉద్యోగులంతా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సీతారామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆ సంఘం సూర్యాపేట యూనిట్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం బాకీ ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు అందజేయడంతో పాటు పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్షులుగా దండ శ్యాంసుందర్రెడ్డి, కార్యదర్శిగా ఎస్.నాగేశ్వర్రావు, ఫైనాన్స్ సెక్రటరీగా కె. కృష్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.యాదగిరి, ఉపాధ్యక్షులుగా జి.సోమయ్య, బి.హైమావతి, జాయింట్ సెక్రటరీగా పోతుగంటి రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.సురేందర్రెడ్డి, పబ్లిసిటి సెక్రటరీగా బి.వీరయ్య, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.మేరినిర్మల, ఎం.డి.అబ్దుల్లా, పాదూరి రజితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.సుదర్శన్ రెడ్డి, హమీద్ ఖాన్, బొల్లు రాంబాబు, శ్రీనివాసరావు, విద్యాసాగర్ రావు, లక్ష్మీనర్సింహారెడ్డి, పులుసు పుల్లయ్య, సుదగాని నాగేశ్వరరావు, ఖలీల్అహ్మద్ తో పాటు 13 మండలాల రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుని కాంక్షిస్తూ లక్ష్మీనగరంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ సమర శంఖం పూరించాలని సంకల్పిస్తూ దుమ్ముగూడెం మండల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కనితి రాముడు పార్టీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామాల్లోని గత కెసిఆర్ ప్రభుత్వ పాలనకు, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారని, గ్రామాల్లో పాలనను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని గ్రామాల్లో కనీసం వీధిలైట్లు వెలగని పరిస్థితి ఉందని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామాలు కలకలలాడేయని ఈ ప్రభుత్వంలో గ్రామాలు వెలవెలబోతున్నాయని అన్నారు. ఇదే ప్రధాన అస్త్రంగా గ్రామాలలోని పార్టీ కార్యకర్తలు స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధం కావాలని, గత పాలనకు ఈ పాలనకు తేడా చూపించి ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో పార్టీ పిఎసిఎస్ డైరెక్టర్ పిసోడి వెంకటేష్ పార్టీ మండల సీనియర్ నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు యూత్కమిటి మండల కన్వినర్, కొకన్వీనర్ లంక శివ, వాగే కిట్టు, జిలకర గంగరాజు, పూసం రాజేష్, పాండ్రు రాము, పార్టీ%ూజ%సెల్ నాయకులు జంగిటి రాము, పొడకలపల్లి శ్రీను,యనబోయిన కొటేశ్వరావు, సోయం బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ల పూసపెల్లి గ్రామంలో ఇంట్లో చోరీ

/ మహబూబాబాద్ జిల్లా /ప్రజాగొంతుక /కేసముద్రం /అక్టోబర్ /26



కేసముద్రం మండలం తాళ్ళపూసపల్లి గ్రామం లో పాతూరి అనసూర్య %ఖ/శీ% వెంకన్న (లేట్ ), 50 %ఎతీం%, కూలీ పని చేసుకునే ఆమె ఇంట్లో నిన్న అనగా తేదీ: 25.10.2025 రోజున రాత్రి సమయంలో అనసూర్య ప్రక్క ఇంటి వద్ద పడుకోగా ఆమె ఇంట్లో లేనిది గమనించి ఎవరో గుర్తు తెలియని దొంగలు ఆమె ఇంట్లో కి ప్రవేశించి 5.6 తులాల బంగారు ఆభరణాలు, 17 తులాల వెండి పట్టీలు దొంగిలించుకుపోయినారు అని అనసూర్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది

# ఆదివాసి గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు




ప్రారంభానికి నోచుకోని బ్రిడ్జి నిర్మాణంసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ప్రజా గొంతుక అక్టోబర్ 26 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధిశిలాఫలకానికే పరిమితమై వి కె రామవరం బ్రిడ్జి నిర్మాణం పనులు వెంటనే టెండర్లు పిలిచి ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల పరిధిలోని వి కె రామవరం,అన్నారం,గ్రామల వద్ద ప్రారంభానికి నోచుకోని బ్రిడ్జి నిర్మాణం కోసం వేసిన శిలా పాలకాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.గత సంవత్సరం లో మండల పరిధి లో గిరిజన గ్రామాలకు బిడ్జ్ సాకర్యం కల్పించడానికి వి కె రామవరం,అన్నారం వంతెనల నిర్మాణని కి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా ఒక కోటి 60 లక్షల వ్యయం తో శంకుస్థాపన చేసి గాలికి వదిలేశారని శంకుస్థాపన కె పరిమితమైన వి కె రామవరం,అన్నారం వంతెనల నిర్మాణాల పై ప్రభుత్వం గిరిజన గ్రామాల ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వర్షాకాలంలో వంతెనెల వద్ద భారీ వర్షం నీరు వరదలై పారుతూ ఆయా గ్రామాల గిరిజన ప్రజలకు తప్పని తిప్పలు రహదారులు వంతెనలు సక్రమంగా లేక గిరిజన ప్రజలకు ప్రయాణాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.వి కె రామారం, కొత్తూరు,అన్నారం,చింతల పాడు,ధర్మాన్న నగర్,గుర్రాల కుంట,ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు వంతెన నిర్మాణం నోచుకోక రవాణా సౌకర్యాం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆయా గ్రామాల గిరిజన ప్రజల కష్టాలు తీర్చేది ఎన్నడని వృద్ధులు,విద్యార్థులు నరక యాతన పడుతున్నారు. వి కె రామవరం,అన్నరం గ్రామల లోలెవల్ సప్టాల స్థానం లో బ్రిడ్జి నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన బ్రిడ్జి నిర్మాణాలను వెంటనే ప్రారంభించి తక్షణమే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యాం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజా,నిమ్మల మధు,సోయం కృష్ణ,కుంజా భాస్కర్,పోడియం రాంమూర్తి,హేమని,వెంకటనర్సు,శ్రీను,ముత్యాలు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహాయంతో గ్రామానికి కైలాసరతం డెడ్ బాడీ

# ఫ్రీజర్ అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 26) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్ల కనపర్తి గ్రామంలో గ్రామ పెద్దలు మరియు దాతలు అందరి సహకారంతో గట్లకనిపర్తి గ్రామానికి కైలాస రథం మరియు డెడ్ బాడీ ఫ్రీజర్ అందజేయడం జరిగిందని గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, దాతలు అన్ని వర్గాల ప్రజల ఉపయోగం కోసం అందరు ముందుకు వచ్చి అధికారుల ద్వారా అందజేయడం గొప్ప విషయమని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం వల్ల అభివృద్ధి పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో దాతలు మాజీ సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, గుర్రం అశోక్, బత్తిని సత్యనారాయణ, బొమ్మ కంటి పోశాలు, రాజ కొమురయ్య కుసుమ మల్లయ్య గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మగంటి ముత్యాలు, నాగరాజు ,సముద్రాల లింగమూర్తి ,బొమ్మ కంటి రాజేందర్, శ్రీకాంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.






# మియాపూర్ లో ఘనంగా కమ్మ సంఘం వన భోజన మహోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 26 (ప్రజాగొంతుక): ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహభావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో పఠాన్ చెరువు, బిహెచ్ఈఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ల కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29వ కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే గాంధీ, తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్, టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ.ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి, కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ, కోటేశ్వరరావు, రాజా, సత్య, బిఎల్ వి.కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఉత్సాహంగా మాన్ కి బాత్ వీక్షణ



ప్రజా గొంతుక వర్ధన్నపేటవర్ధన్నపేట నియోజకవర్గంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని స్థానిక బీజేపీ నాయకులు ఉత్సాహంగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షురాలు కొండేటి అనిత సత్యం జిల్లా కౌన్సిల్ సభ్యులు మైస రాము పెద్దూరి రాజు ఐత రవికుమార్ మల్లెపాక అనిల్ సతీష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు ప్రధానమంత్రి మోదీ గారి ప్రజాప్రేరణాత్మక ప్రసంగాన్ని ప్రశంసిస్తూ ఆయన దేశ అభివృద్ధి దిశగా చేస్తున్న కృషిని కొనియాడారు. మాన్ కి బాత్ ను సామూహికంగా వీక్షించడం ద్వారా పార్టీ శ్రేణులు మోదీ గారి ఆలోచనలను ప్రజల్లోకి చేర్చే అవకాశంగా భావించారని తెలిపారు